## 105. తిరుగు ప్రయాణంలో చేయు దుఆ

٢١٧- يُكَبِّرُ عَلَىٰ كُلِّ شَرَفٍ ثَلَاث تَكْبِيرَاتٍ ثُمَّ يَقُولُ: «لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ، وَهُوَ عَلى كُلِّ شَيْءٍ قَدِيرٌ، آيِبُونَ، تَائِبُونَ، عَابِدُونَ، لِرَبِّنَا حَامِدُونَ، صَدَق اللهُ وَعْدَهُ، وَنَصَرَ عَبْدَهُ، وَهَزَمَ الأَحْزَابَ وَحْدَهُ».

217. ఎత్తైన స్థలాలన్నింటిపై మూడు సార్లు **"అల్లాహు అక్బర్"** అని పలికి ఆ తర్వాత ఈ దుఆ చదవాలి.

**లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీక లహూ, లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్. ఆయిబూన తాఇబూన, ఆబిదూన, లిరబ్బినా హామిదూన సదఖల్లాహు వాదహు వనసర అబ్దహు, వ హజెమల్ అహ్జాబ వహ్దహు".**[1]

అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవ్వరూ లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వ స్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయనే అన్నింటిపై అధికారం కలవాడు. మేము వాపసు తిరిగి వచ్చేవారము, పశ్చాత్తాప పడేవారము, ఆయన్నే ఆరాధించే వారము. మేము మా ప్రభువు స్తుతించేవారము. అల్లాహ్ తన వాగ్దానాన్ని నిజం చేసి చూపాడు. తన దాసునికి సహాయం చేసాడు. ఆయన ఒక్కడే శత్రు వర్గాలను చిత్తుగా ఓడించాడు (బుఖారీ, తిర్మిదీ, ముస్లిం).

1. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్ నుండి లేదా యుద్ధము నుండి తిరిగి వచ్చేప్పుడు ఇలా అనెడివారు, అల్ బుఖారీ 7/163 మరియు ముస్లిం 2/980.